- ఎక్కువ మందిని కంటే ఇల్లు: రాజస్థాన్ మంత్రి
- బిల్కిస్ దోషుల్లో తొమ్మిది మంది మిస్సింగ్
- అయోధ్య ప్రారంభానికి మేం రాం: కాంగ్రెస్
- పడకేసిన స్టార్టప్ ఇండియా.. ఫండింగ్ డౌన్
- ఫరూక్ అబ్దుల్లాకు ఈడీ నోటీసులు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




చలాన్ల రాయితీ 31 వరకు

గడువు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం

› 8


గురువారం THURSDAY 11.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 217 ‖ వెల (Price) రూ.6.50 | అమావాస్య

గురువారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 5-59. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం తిథి: అమావాస్య సాయంత్రం 5-27 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ సాయంత్రం 5-39 వరకు. వర్జ్యం: రాత్రి 12-52 నుంచి రాత్రి 2-18 వరకు. రాహుకాలం: పగలు 1-47 నుంచి పగలు 3-10 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-36 నుంచి ఉదయం 11-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-52 నుంచి పగలు 3-44. అమృతకాలం: పగలు 1-15 నుంచి పగలు 2-43 వరకు. ఉత్తరాషాఢ కార్తె రాత్రి 8-18 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# నో గ్యారెంటీ!

## ఇక్కడ కూడా హామీలకు తిలోదకాలేనా?

- కర్ణాటకలాగే ఇక్కడా కాంగ్రెస్ చేతులెత్తేసుడేనా?
- హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- 420 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పండి
- సీఎం తేదీలు ప్రకటించిన హామీల సంగతేమైంది?
- ఎంసీహెచ్‌ఆర్డీలో రాజకీయ సమీక్షలెలా పెడతారు?
- ఇన్‌చార్జి మంత్రులతో సీడీఎఫ్ నిధుల ఖర్చా?
- ఫార్ములా-ఈ రేసింగ్‌ను రద్దు చేయడం సరికాదు
- మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

హైదరాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో ఎన్నికల హామీలను అమలుచేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలోనూ అదే పనిచేయబోతున్నదని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం



శ్రీహరి అనుమానం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారో తెలిపే షెడ్యూల్‌తో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం అనంతరం ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయభాస్కర్, గండ్ర వెంకటరమణారెడ్డి, అరూరి రమేశ్, బీఆర్‌ఎస్ నేత కే వాసుదేవరెడ్డితో కలిసి కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను › 2వ పేజీలో

## ప్రజా గొంతుక బీఆర్‌ఎస్

- ఉఫ్‌మని ఊదేస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు
- బీఆర్‌ఎస్‌ను లేకుండా చేయడం ఎవరితరమూ కాదు
- నేతలు, క్యాడర్‌పై పెట్టిన తప్పుడు కేసులు ఎదుర్కొంటాం
- ప్రభుత్వ విధానాలను ఎండగట్టి.. కార్యకర్తలకు అండగా ఉంటాం
- త్వరలో శిక్షణ తరగతులు: పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల బలమైన గొంతుక. తెలంగాణ ఆకాంక్షలకు ప్రతిరూపం. తెలంగాణ ప్రజల గుండెల్లో చెక్కుచెదరని సంతకం. అన్ని రకాల భావజాలాలతో తెలంగాణ ఆకాంక్షల పరిరక్షణే పరమావధిగా పనిచేసే శక్తియుక్తులున్న పార్టీ. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. పార్టీదే భవిష్యత్తు. పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురికావొద్దు. లోకసభ ఎన్నికల్లో సత్తాచాటుదాం.*

*-కేటీఆర్* › 2

# త్వరలో కొత్త పవర్ పాలసీ

- అన్ని రాష్ట్రాల్లో విద్యుత్తు విధానాలపై అధ్యయనం
- విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపై నివేదిక ఇవ్వండి
- 2014 నుంచి ఇప్పటి వరకు లెక్కలు తీయండి
- అధిక ధరకు విద్యుత్తు కొన్న కారణాలూ తెలుపాలి
- గృహజ్యోతి పథకం అమలుకు ప్రణాళికలు
- విద్యుత్తు ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలి: సీఎం

హైదరాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014 నుంచి ఇప్పటి వరకు విద్యుత్తు ఉత్పత్తి కంపెనీలతో రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కం)లు కుదుర్చుకున్న అన్ని రకాల విద్యుత్తు కొనుగోలు ఒప్పందా (పీపీఏ)లపై సమగ్ర అధ్యయనం జరిపి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ ఒప్పందాల్లోని నిబంధనలు, రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) నుంచి పొందిన అనుమతులు, ఒప్పందాల ద్వారా కొనుగోలు చేస్తున్న విద్యుత్తు ధరలు వంటి అంశాలు నివేదికలో ఉండాలని అధికారులకు సూచించారు. అధిక ధరతో విద్యుత్తు కొనుగోలు చేసేందుకు జరిగిన ఒప్పందాలకు కారణాలను సైతం వివరించాలని ఆదేశించారు. ఇకపై బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు లభించే విద్యుత్తునే కొనాలని స్పష్టం చేశారు. విద్యుత్తు శాఖపై బుధవారం ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా, భవిష్యత్తు అవసరాలు తీర్చేందుకు కొత్త విద్యుత్తు కేంద్రాల నిర్మాణానికి ఉన్న అవకాశాలు, జెన్ కో ఉత్పత్తి సామర్థ్యం పెంపుదల, గృహజ్యోతి పథకం అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జెన్‌కో ఆధ్వర్యంలో విద్యుత్తు ఉత్పత్తి, ఇతర కంపెనీల నుంచి విద్యుత్తు › 3వ పేజీలో



### అప్పుల్లో రాజస్థాన్ విద్యుత్తు సంస్థలు

- గత కాంగ్రెస్‌హయాంలో 90 వేల కోట్ల రుణాలు
- బడ్జెట్‌లో మెజారిటీ వాటా ఇకపై మిత్తిలకే
- ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఆందోళన

### కశ్మీర్‌లో కటిక చీకట్లు › 6

- 12 నుంచి 16 గంటలపాటు కోతలు
- గడిచిన 20 ఏండ్లలో చూడని సంక్షోభం
- రాజస్థాన్‌తో కరెంటు ఒప్పందమే కారణం



## వడ్ల పైసల్ రాలె.. రైతుబంధు పడలె!

# నడిమిట్ల నరకం

- రైతులకు అందాల్సిన ధాన్యం సొమ్ము రూ.వెయ్యి కోట్లు
- పంటలు కొనుగోలు చేసి నెల గడుస్తున్నా డబ్బులివ్వని సర్కారు
- పాత అప్పులు తీరిస్తేనే కొత్త రుణాలిస్తామని బ్యాంకుల మెలిక
- యాసంగి పంటకు పైసల్లేక అన్నదాతల ఇబ్బందులు

హైదరాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రైతులు యాసంగి పంట వేసేందుకు సిద్ధమవుతున్న సమయంలో చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలం అవుతున్నప్పటికీ చేతిలో సరిపోయేంత పెట్టుబడి లేకపోవడంతో అగచాట్లు పడుతున్నారు. ఓ వైపు సమయం మించిపోతుండటం.. మరోవైపు పైసలు లేకపోవడంతో దిక్కులు చూస్తున్నారు. వానకాలంలో పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి నిధులు ఇస్తే.. వాటితో రైతులు తిరిగి మళ్లీ పంటలు వేసుకొంటారు. అయితే, ఈసారి రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి ఇంకా పూర్తిస్థాయిలో చెల్లింపులు జరగలేదు. గత వానకాలానికి సంబంధించి ప్రభుత్వం రైతుల వద్ద నుంచి పెద్ద ఎత్తున ధాన్యాన్ని సేకరించింది. ఆ ధాన్యం మిల్లులకు చేరిన తర్వాత వారం- పది రోజుల్లోనే ప్రభుత్వం బిల్లులను మంజూరు చేయాల్సి › 3వ పేజీలో



### ఇస్తరా.. ఇయ్యరా?

*కాంగ్రెస్ వస్తే రైతుబంధు డబ్బులు పెంచి ఇస్తమన్నరు.. పెంచిచ్చుడు ఏమోగని అసలు పైసలు కూడా రాలేదు. బీఆర్‌ఎస్ సర్కారు ఉన్నప్పుడు అదునుకు పైసలిచ్చి పెట్టుబడి రంది లేకుండ చేసింది. నేను ఆరు ఎకరాల్లో వరి, మక్క ఏసిన. యాసంగి పెట్టుబడి సాయం ఇంకా అందలే. అసలు ఇస్తరా? ఇయ్యరా? తెలుస్తలేదు. పెట్టుబడులకు ఇబ్బందైతాంది. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బు ఇయ్యాలె.*

-ఏడెల్లి రామసుధాకర్‌రెడ్డి, రైతు, ఎల్కతుర్తి (హనుమకొండ జిల్లా)



### ఆర్టీసీలో కారుణ్య నియామకాలు

- 813 మందికి కండక్టర్ ఉద్యోగాలు › 3
- మంత్రి పొన్నం ప్రభాకర్



### షిండేదే శివసేన

- ఎమ్మెల్యేలపై ఠాక్రే, షిండే వర్గాల అనర్హత పిటిషన్ల తిరస్కరణ
- పార్టీ నుంచి ఎవరినీ తొలగించే అధికారం శివసేన చీఫ్‌కు లేదు
- 1999 రాజ్యాంగమే ఫైనల్
- మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్ › 5
- ప్రజాస్వామ్య హత్య అన్న ఠాక్రే
- సుప్రీంకోర్టుకు వెళ్తామని వెల్లడి






# తప్పెవరిది? శిక్ష ఎవరికి?

## రోడ్ల మీద దరఖాస్తుల చర్యలపై విమర్శల వెల్లువ



- తప్పు చేసిన వారిపై చర్యల విషయంలో పక్షపాతం
- ఉన్నతాధికారుల తీరుపై కిందిస్థాయి సిబ్బంది ఆగ్రహం
- 'రోడ్డెక్కిన ప్రజాపాలన' చర్యలపై సర్వత్రా విమర్శలు
- 'నమస్తే' కథనంతో లోపాలు సరిదిద్దుకున్న జీహెచ్‌ఎంసీ

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 10 (నమస్తే తెలంగాణ): ఏదైనా తప్పు జరిగినప్పుడు కిందిస్థాయిలో ఒకరిని బలి పశువును చేయడం.. చేతులు దులుపుకోవడం.. జీహెచ్‌ఎంసీకి పరిపాటిగా మారింది. తప్పు జరుగడానికి మూలమేంది? అందుకు నిజమైన కారకులెవరు? అన్న కోణంలో విచారణ జరగడం లేదు. ఒకవేళ జరిగినా అసలైన బాధ్యులపై చర్యలకు ఉన్నతాధికారులు వెనుకంజ వేస్తున్నారు. నిజానికి తప్పుచేసిన వారిని వెనకేసుకు వస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో ప్రజలు క్యూలైన్లో గంటలకొద్దీ నిల్చొని.. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సమర్పించిన దరఖాస్తుల గతి ఏమైందో రెండు రోజులుగా ప్రజలు చూస్తున్నారు. హయత్‌నగర్‌కు చెందిన దరఖాస్తులు బాలానగర్ ఫ్లైఓవర్ మీద గాలికి కొట్టుకుపోయిన ఘటనపై జీహెచ్‌ఎంసీలో జరిగిన విచారణ, తీసుకున్న చర్యలు కిందిస్థాయి యంత్రాంగంలో తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ ఘటనకు అసలు కారకులెవరో ఉన్నతాధికారులందరికీ తెలుసు. ప్రస్తుత హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్ గతంలో కూకట్‌పల్లిలో పనిచేశారు. ఆ 'బంధం'తోనే స్వయంగా చొరవ తీసుకొని దరఖాస్తులను › 7వ పేజీలో

### 'ప్రజాపాలన' పేరుతో సైబర్ మోసాలు

- మహిళలను రంగంలోకి దింపి లబ్ధిదారులకు వల
- ఓటీపీ అడిగి ఖాతా నుంచి రూ.10 వేల దోపిడీ
- నిజామాబాద్ జిల్లాలో వెలుగులోకి మోసం › 7

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాల ఆమోదం





- ఫైల్‌పై గవర్నర్ తమిళిసై సంతకం
- ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యులు
- త్వరలో కొత్త చైర్మన్ నియామకం!

హైదరాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్ బీ జనార్దన్‌రెడ్డి, సభ్యులు బండి లింగారెడ్డి, కారం రవీందర్‌రెడ్డి, ఆర్ సత్యనారాయణ రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం ఆమోదించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో డిసెంబరులో వీరందరూ రాజీనామా చేశారు. టీఎస్‌పీఎస్సీలోని మిగతా సభ్యులైన › 2వ పేజీలో



### నేనే నంబర్ 2

- ముఖ్యమంత్రి తర్వాత నేనే
- క్యాబినెట్‌లో బలమైన శాఖ నాదే
- సభా వేదికలపై చెప్పుకొంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చ › 3



### శభాష్ హెచ్‌ఎం

- గంజాయి చాక్లెట్ల గుట్టురట్టు చేసిన హెడ్‌మాస్టర్ నాయక్
- విద్యార్థులకు గంజాయి చాక్లెట్లు అమ్మిన ఒడిశా ముఠా
- పిల్లల ప్రవర్తనలో తేడా గమనించి నిఘాపెట్టిన టీచర్
- విద్యార్థులతో స్నేహంగా మెలిగి సమాచార సేకరణ
- ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు.. ముగ్గురి అరెస్టు › 2